**వైజ్ఞానిక కథల పోటీలో రెండవ బహుమతి పొందిన కథ**

**అనంతవాయువుల్లో** అల్లలాడుతున్న నన్ను ఎవరో పట్టినట్లుంది. అమితమైన చలికి లోనైన శరీరం నెమ్మదిగా వేడెక్కి వ్యాకోచం చెందుతున్నట్టుంది. గాఢ సుషుప్తి విడివడి గురుత్వాకర్షణకు లోనైన శరీర భాగాల కంపన మనసుకందింది.

"హలో సాంబా! ఇక నిద్ర మంచి లే!" అన్న కరుణ కోకిల కంఠం విని లేచి కూర్చున్నాను.

పాల మీగడ వంటి మెత్తటి సింథటిక్ పరుపు డబల్ బెడ్‌పై ఎగ్ షెల్ (కోడి గుడ్డు గుల్ల) వంటి వంపులే గాని కోణాలు లేని గది మధ్యలో గోడను ఇంటి కప్పులో కలిపిన వంపు. మిణుగురు పురుగులవంటి కాంతిని వెదజల్లుతున్న చిన్న చిన్న మోనో క్రొమాటిక్ దీపాలు.

ఇది పగలా! రాత్రా! అని అడిగాను.

సమాధానంగా గోడలో కొంత భాగం పైకి జరిగింది. సూర్యుని వెచ్చటి కిరణాలు లోనికి ప్రసరించాయి.

కిటికీలో నుండి కనిపించిన దృశ్యాలు చూస్తూ ఉంచున్నాను. అన్నీ చిన్న చిన్న కోడిగ్రుడ్ల వంటి భవనాలే. విశాలమైన రోడ్లు. రోడ్ల నిండా రబాట్స్ (మర మనుషులు). అన్ని రబాట్స్‌లను నే నెక్కడా చూడలేదు. రోడ్లపై వాహనాలు వింతగా ఉన్నాయి. ఒక్క వాహనం లో నుంచి శబ్దంగాని, పొగగాని రావటం లేదు. అన్నీ సోలార్ సెల్స్‌తో నడిచే వాహనాలే.

హలో! గుడ్‌మార్నింగ్ మిస్టర్ సాంబా! అంటూ ఆంగ్లంలో పలకరించాడు మనిషి.

అతను సన్నగా, పొడువుగా, తెల్లగా ఉన్నాడు. విశాలమైన నుదురు, మెరుస్తున్న తీక్షణమైన నయనాలు. కనురెప్పలార్పకుండా సూటిగా చాలాసేపు చూశా డతను.

నా పేరు శ్యాం! ఈమె నా భార్య రుమ. వీడు నా కొడుకు రావన్. అది నా కూతురు కోమలి. నీ పక్కన నిలుచున్న యువతి కరుణ. నేటి నుండి నీ పర్సనల్ సెక్రెటరీ. మనం టిఫిన్ తింటూ మాట్లాడుకుందాం అని జేబులో నుంచి చిన్న కాల్క్యులేటర్ లాంటిది తీసి ఏవో మీటలు నొక్కాడు. వెంటనే డైనింగ్ టేబులూ, ఆరు కుర్చీలూ కాళ్ళకు అమర్చిన చక్రాల గుండా దొర్లుకుంటూ వచ్చి గది మధ్యలో అమరాయి. మేము కుర్చీలపై ఆసీనులం కాగానే ఇద్దరు మర మనుష్యులు వచ్చి మాకు అల్పాహారం సర్వ్ చేశారు.

అల్పాహారం చేస్తుండగా శ్యాం చెప్పసాగాడ.—

'ఇది క్రీ.శ. పలభయ్యో శతాబ్దం. నువు రెండువేల ఏళ్ళనాటి మనిషివి. అప్పుడు నువ్వు భారతదేశంలో వైద్యం పూర్తిగా అభివృద్ధి చెందని కాలంలో వైరస్ జనిత్ బ్రెయిన్ ట్యూమరు వల్ల చనిపోయావు. అప్పటి నీ తల్లిదండ్రులు ఎప్పటికైనా నీవు బ్రతుకు వస్తా నమ్మకంతో శరీరం చెడకుండా ఉండేందుకు లిక్విడ్ నైట్రోజన్ బాత్‌లో ముంచి మైనస్ 170 డిగ్రీల సెంటిగ్రేడు ఉష్ణోగ్రత వద్ద క్రైయో ప్రొటెక్టివ్ బాంక్‌లో భద్రపరిచారు.





# జెనెసిస్

పిల్లలమర్రి రామలక్ష్మి

నే నిప్పుడు ప్రపంచంలో ప్రసిద్ధి చెందిన వైరాలజిస్ట్‌ని. క్రయోవైరాలజీ స్పెషలిస్ట్‌ని. వైరస్ అన్నది జీవా, నిర్జీవా అన్నది తేల్చటానికి ప్రయోగాలు చేస్తున్నాను. అతి తక్కువ ఉష్ణోగ్రత వద్ద వైరస్ ఎలా పని చేస్తుందో పరీక్షిస్తూ నీ శవాన్ని తెచ్చాను.

మా నాన్నగారు ప్రసిద్ధి చెందిన పేరాసైకాలజిస్ట్, జెనెటిక్ ఇంజనీరు కూడాను. నా భార్య మంచి సర్జను. ఆమె నీ బ్రెయిన్‌కి ఆపరేట్ చేసి ట్యూమర్‌ను వెలికి తీయగా నేను శరీరంలో ఉన్న అపాయకరమైన వైరస్‌ను యాంటీబయాటిక్స్ ఉపయోగించి రోగ నివారణ చేశాను.

ఆరోగ్యవంతమైన శవాన్ని బ్రతికించడానికి మా నాన్నగారు తన జీవితాంతం పేరాసైకాలజీలో పరిశోధనలు చేస్తూ ఉండేవారు. ఆయన పరిశోధనలు ఫలించి నువ్వు బ్రతికావు.

“నన్ను బ్రతికించిన ఆ మహానుభావుణ్ణి చూడాలి. నన్ను ఆయనకు పరిచయం చేయండి” అన్నాను ఆతృతంగా.

ఇంతలో రుమ కల్పించుకుని విషాదంగా చూస్తూ అన్నది 'ఆయన మనకిక లేరు. ఆయన పరిశోధనా ఫలితాలు నలుగురికీ తెలిసేలోగా ఎవరో ఆయనను లేజర్ గన్‌తో హతమార్చారు. ఆయన శరీరపు బూడిద మాత్రమే మిగిలింది.

శ్యాం తన అల్పాహారం ముగించి లేస్తూ 'నాన్నగారు నిన్నే ఉద్దేశంతో బ్రతికించారో తెలియదు. రెండువేల ఏళ్ళనాటి పురాతనపు మనిషివి. ఇన్ని వేల ఏళ్ళ విజ్ఞానపు ప్రగతిని అందుకుని నీవెలా మనుగడ సాగిస్తావో నాకు తెలియదు. ఈ కరుణ నాన్నగారి వద్ద నమ్మకంగా పని చేసిన అసిస్టెంటు. నేటి నుంచి నీతో ఉంటుంది. ఈ ప్రపంచం అంతా త్రిప్పి చూపిస్తుంది.

ఈ గది నీకిష్టమొచ్చినంత కాలం వాడుకోవచ్చు. ఇంక నేను లేబొరేటరీకి వెళ్ళి వస్తాను. నేను చేస్తున్న పరిశోధన ఒకటి మధ్యలో ఉంది' అంటూ హడావిడిగా బయటకు వెళ్ళాడు. ఆయన భార్య ఆయనను అనుసరించింది. పళ్లెముపై గోళాన్ని వెలబెట్టినటువంటి ఆకారంగల సోలార్ హోవరు కారు. వారినెక్కించుకుని నేలకు రెండంగుళాల ఎత్తున గాలిలో తేలుతూ నిశ్శబ్దంగా వెళ్ళిపోయింది. రావన్, కోమలి వాళ్ళ రూములోనికి వెళ్ళిపోయారు.

"ప్రొఫెసర్ హిరణ్య అతి గొప్ప మనిషి" అంటూ మొదలెట్టింది కరుణ.

"ఎవడా హిరణ్యాక్షుడు." ప్రశ్నించాడు.

"నిన్ను బ్రతికించిన మనిషి, శ్యాం నాన్నగారూను. ఆయన గొప్ప జెనెటిక్ ఇంజనీరు. సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ జెనెటిక్ మాడిఫికేషన్స్‌లో సీనియరు మెంబరు. ఆయన అనుమతి లేకుండా జీన్స్‌లో మార్పులు చేసి క్రొత్త జీవులను సృష్టించడం సాధ్యం కాదు. అంతటి పలుకుబడిగల వ్యక్తి ఆయన."

నేను నెమ్మదిగా లేచి గదులన్నీ పరిశీలిస్తున్నాను. నా వెంట వస్తూ కరుణ వివరిస్తూ పోతూంది.

"ఇప్పుడు నీ తక్షణ కర్తవ్యం ప్రొఫెసర్ హిరణ్య హత్యా రహస్యం ఛేదించి ఆయన ఆత్మ శాంతి కలగజేయటం."

నాకు చిరాకేసింది. 'నేను బ్రతికి అయిదు నిముషాలైనా కాలేదు. అప్పుడే హత్యలూ, పెంతికులుమా. నేనింక ఆ ఉద్యోగం చేయదలచుకోలేదు అయినా నేను బ్రతికున్న రోజుల్లో సి.బి.ఐ. లో పని చేస్తుండేవాడినని నీకెట్లా తెలుసు?'

"అనేక శవాల హిస్టరీ పరీక్షించిన తరువాతే అన్ని అర్హతలూ సరిపోయిన నిన్ను బ్రతికించాం" అన్నది గర్వంగా.

"అయితే నన్ను బ్రతికించడానికి కారణం ఉన్నదన్నమాట."

"ఉన్నది."

"మరి శ్యాం కారణం తెలియదన్నాడు."

"అవును ప్రొఫెసర్ హిరణ్యకు తప్ప మరెవ్వరికీ తెలియదు. కాని ఆయన ఇప్పుడు మన మధ్య లేరు. కనుక నీవా రహస్యం కనుక్కొని ఆయన కోరిక నెరవేర్చాలి.

"నేను చెయ్యను."

"చెయ్యాలి.

"ఎందుకు చెయ్యాలి.?"

"ఆయన నిన్ను బ్రతికించాడు కాబట్టి నీవాయనకు ఋణ పడి ఉన్నావు."

"నన్ను బ్రతికించమని నే నాయన కాళ్ళా వేళ్ళా పడ్డానా ఏమిటి ఋణపడి ఉండడానికి. కావాలంటే మళ్ళా చంపుకో. ఆనందంగా చచ్చిపోతాను.

నన్నిలా అర్ధాంతరంగా ఎవరో బ్రతికించటం నా ప్రశాంతతని కావాలని కుట్ర పన్ని ఎవరో భంగపరచినట్లు అశాంతిగా ఉంది. అయినా డబ్బు చేతిలో పడందే ఏ పనీ చెయ్యకూడదని మనువు అన్నాడు కదా! అదే అడిగాను.

డబ్బెంతిస్తావు?"

'డబ్బా!

"మరి ప్రతిఫలం లేకుండా పని చెయ్యడానికి నేనేమి వెర్రివాణ్ణా ఏమిటి?"


"నీవు కనుక్కునే రహస్యం ద్వారా ప్రపంచానికి గొప్ప మేలు జరుగుతున్నది అ సంతృప్తే నీకు ప్రతిఫలం."

"అయ్యో! అది చాలదు తల్లీ!

"సరే సెంట్రల్ సిస్టంలో నీకొక నంబరు బుక్ చేసి తగినంతగా క్రెడిట్ చేస్తాను. నీ వేలి ముద్ర ఇలా ఇవ్వు అంటూ తెల్ల కాగితంపై పై నా వేలి ముద్ర తీసికొంది.

నేను అయోమయంగా చూశాను.

"నీకు ఇప్పటి సిస్టం గురించి చెప్పటం అవసరంలాగుంది. అంటూ చెప్ప సాగింది. 'మానవుని శ్రమశక్తి వికలవడానికి, శ్రమఫలితాన్ని సమంగా తిరిగి అందజేయడానికి ఏర్పరచిన సిస్టమే సెంట్రల్ సిస్టం నీకు పూర్తి స్పష్టంగా కనిపిస్తున్న ఆ బ్రహ్మాండమైన భవనమే సెంట్రల్




సిస్టమ్స్ హెడ్ క్వార్టర్స్. దాన్ని ఒక విధంగా మల్టీపర్పస్ కంప్యూటరు అనవచ్చు. లోకంలో జరిగే బిజినెస్ అంతా దాని ద్వారానే జరుగుతుంది.

ఉదాహరణకు వార్తా పత్రికలు తీసుకుందాం. ప్రెస్ రిపోర్టర్లు వైర్లెస్ సెట్‌లాంటిది దగ్గర పెట్టుకుని తిరుగుతూ ఉంటారు. ఏదైనా ప్రచురింపదగ్గ వార్త కనపడినపుడు వెంటనే వైర్లెస్ ద్వారా తమ నంబరు కోట్ చేస్తూ సెంట్రల్ సిస్టంకు అందజేస్తారు. చివరన తమ బొటన వ్రేలును వైర్లెస్ సెట్‌లో అందుకు నిర్దేశించిన స్థానంపై నొక్కి వదులుతాడు. ఆ వేలి ముద్ర ద్వారా సెంట్రల్ సిస్టం అతనిని గుర్తు పట్టి అతని శ్రమను గుణించి శ్రమ ఫలితాన్ని ఆటోమేటిక్‌గా క్రెడిట్ పాయింట్ల రూపంలో అతని నంబరుకు రికార్డు చేస్తుంది.

అలనే వస్తువేదైనా కొనదల్చినప్పుడు, కావలసిన షాపతనితో ఆడియో విజువల్ వైర్లెస్ సెట్ ద్వారా మాట్లాడి, షాపతని నంబరు, వస్తువు ఖరీదు సూచిస్తూ తన వ్రేలిని అదే చోట నొక్కినట్లయితే ఆటోమేటిక్‌గా షాపతని నంబరుకు సెంట్రల్ సిస్టంలో క్రెడిట్ వెళ్ళి పోతుంది. షాపతను అది సరి చూసుకుని రబాట్స్ ద్వారా సామాను అతనికి అందజేస్తాడు. ఈ పద్ధతి పని చేయడానికి కావలసిందల్లా కంప్యూటరుతోను ఇతరులతోను సంభాషణ జరిపించగల అతి చిన్న ఆడియోవిజువల్ వైర్లెస్ సెట్టు మాత్రమే."

"నంబరూ వేలి ముద్రలూ ఏమిటి?"

"మనిషి పుట్టగానే అతని వేలి ముద్రను సెంట్రల్ సిస్టంకు ఇస్తారు. అది ఒక రాండం నంబరును అతనికిచ్చి వేలి ముద్రను రికార్డ్ చేస్తుంది. ఇవి రెండూ అతని జీవిత కాలంలో అతని ఐడెంటిటీని తెలియచేస్తాయి."

"సరే! ఇంతకీ సెంట్రల్ సిస్టంలో కెళ్ళిన వార్త ఏమవుతుంది?"

"ఏమవుతుంది. ఇలా పోగేసిన వార్తలన్నిటిని కంపైల్ చేసి మెమొరీలో దాస్తుంది. వార్తలు కావలసి అడిగిన వాళ్ళకు టీవీలోనో లేక వార్తా పత్రికల రూపంలోనో అందజేసి వాళ్ళ క్రెడిట్స్ కత్తిరిస్తూ ఉంటుంది."

"అయితే పత్రికలు కూడా ఉన్నాయన్నమాట."

"పత్రికలేం ఖర్మ. ప్రపంచంలో ఇప్పటివరకు వచ్చిన కథలూ, నవలలూ, వైజ్ఞానిక గ్రంథా అన్నీ దాని మెమొరీలో ఉంటాయి. అది ఒక విధమైన యూనివర్సల్ ఎన్సైక్లోపీడియా వంటిది. నీకు కావలసిన ఏ సమాచారమైనా సరే కంప్యూటరును తగిన విధంగా ట్యూను చేసినట్లయితే, ఫోటో ప్రింటింగ్ ద్వారా అచ్చు వేసి రబాట్సు ద్వారా అందిస్తుంది. కాకపోతే కత్తిరింపబడడానికి తగినంతగా నీకు క్రెడిట్స్ ఉండాలి. అంతే!"

"అంటే నేనింత కష్టపడ్డాను అని కంప్యూటరుకి చెప్పుకోవడం తరువాత దాని దగ్గర నుంచే కష్ట ఫలితాన్ని రాబట్టడం అన్నమాట."

నేనిలా వాళ్ళ మానిటరీ సిస్టంను అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తూ యథాలాపంగా ప్రక్క గదిలోకి తొంగి చూసి ఖంగు తిన్నాను. ఒంటి నిండా పాములూ, తేళ్ళూ పాకినట్లయింది.

రావన్, కోమలి ముద్దులాడుకుంటున్న దృశ్యమది.

నా గగుర్పాటును గుర్తించిన కరుణ విషాదంగా చూస్తూ అన్నది 'క్లోనింగ్.'

"క్లోనింగ్ అంటే?"

"అంటు కట్టడం,"

"అది తెలుసోయ్. దానికీ వీళ్ళ మధ్య అసమంజస శృంగారానికి సంబంధం ఏమిటి?"

"సంబంధం ఉన్నది కాబట్టే చెప్పాను. మూడవ ప్రపంచ యుద్ధం తరువాత వచ్చిన ముఖ్యమైన మార్పులలో ఇది ఒకటి. సహజ పద్ధతిలో పుట్టే పిల్లల్లో కావలసిన లక్షణాలు ఉండటం లేదని భావించిన జన్యు శాస్త్రవేత్తలు క్లోనింగ్ పద్ధతి మొదలెట్టారు. ఈ పద్ధతిలో పిల్లలు కావలసినవారు క్లోనింగ్ లేబొరేటరీకి వెళ్ళి తమ శరీర కణాన్ని ఒకదాన్ని ఇస్తే చాలు. వాళ్ళు ఆ కణాన్ని రేడియేషన్‌కు గురి చేసి మనకు కావలసిన జెనెటిక్ ఛేంజెస్ జీన్స్‌లో ప్రవేశ

పెట్టి ప్రత్యేకమైన గదులలో ఎదుగుదలకు కావలసిన న్యూట్రియంట్స్ అందజేస్తూ పిల్లవాడిని లేక పిల్లదాన్ని ఉత్పత్తి చేసి మనకు అందజేస్తారు. తరువాత మనం ఇంటికి తెచ్చుకుని పెంచుకోవడమేనన్నమాట. ఏక కణం ద్వారా జన్మించడంవల్ల బిడ్డకు తల్లిగాని, తండ్రిగాని ఒకరే ఉంటారు. ఇద్దరూ ఉండరు. ఈ పద్ధతితో పూర్వ కాలంలోలాగా ఆడవాళ్లే బిడ్డల్ని కనాలని లేకపోవడంవల్ల స్త్రీ పురుష సమానత్వం ఏర్పడింది.

"ఇంతకూ వాళ్ళిద్దరూ వేర్వేరు వ్యక్తుల కణాల ద్వారా జన్మించినవాళ్ళవడంచేత అన్నా చెల్లెళ్ళు కారు. ఒకే వ్యక్తి ఇరువురిని పుట్టించినప్పుడే అటువంటి సంబంధం ఏర్పడుతుంది. ఎటొచ్చీ ఆ అవకాశం ఉండదు. ఎందుకంటే ఒక వ్యక్తి ఒకరికంటే ఎక్కువ మందిని ఉత్పత్తి చేయరాదని సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ జెనెటిక్ మాడిఫికేషన్స్ ఆదేశం. ఫామిలీ ప్లానింగ్" అని నవ్వింది.

"సరే! ఇప్పుడు వాళ్ళు చేస్తున్న పనివల్ల పిల్లలు పుడితే" అని ఆగాను.

"పుట్టరు."

"ఏం?"

"రీ ప్రొడక్టివ్ ఆర్గాన్స్‌కి కేవలం రిక్రియేటివ్ ఆర్గాన్స్‌గా మార్చి చాలా కాలం అయింది. సహజ పద్ధతిలో జననాలు ఎప్పుడో ఆగిపోయాయి. పిల్లలు కావాలంటే క్లోనింగ్ ఒక్కటే మార్గం అంది.

అయితే సోదరులు అన్న బాంధవ్యం ఉన్న వాళ్లెవ్వరూ ఉండరన్నమాట."

"ఉండరు ప్రత్యేక పరిస్థితుల్లో కౌన్సిల్ ప్రత్యేకానుమతి ఇస్తే తప్ప. అయినా ప్రజలందరూ ఆనందంగా జీవించడానికి ఈ పద్ధతి బాగా తోడ్పడుతుంది గదా" అన్నది.

ఆలోచనలో పడిన నన్ను హూవరు కారులో ఎక్కించి అన్నీ వింతగా చూప సాగింది. అన్ని ప్రదేశాలూ జాగ్రత్తగా పరిశీలిస్తున్నాను.


ఇంతలో ఒక హూవరు కారు వేగంగా వచ్చి మాకు అడ్డంగా నిలబడింది. అందులో నుంచి రబాట్ సోల్జర్స్ బిలబిలా దిగారు. వాళ్ళలో యూనిఫారంలో ఉన్న రాబ్‌సెక్ (రబాట్ సెక్రెటరీ) ఆదేశం వినిపించింది.

"ప్రెసిడెంట్ మిమ్మల్ని చూడాలనుకుంటున్నాడు."

కరుణవంక అర్థం కానట్లు చూశాను. వాళ్ళతో వెళ్ళమని సైగ చేసింది.

హూవరు కారెక్కి వాళ్ళతో పాటు అధ్యక్షుని భవనానికి వెళ్లాను. సెంట్రల్ సిస్టంకు దగ్గరగా ఉన్న చిన్న కోట వంటి భవనం. రబాట్ యోధులు పహరా కాస్తున్నారు. ఎలక్ట్రానిక్ గార్డ్స్ మనుష్యుల్ని ఎక్స్‌రే స్కానింగ్ చేసి టి.వి. తెరలపై ప్రతిబింబిస్తున్నాయి. ఆయుధాలు బాహ్యంగా తీసుకెళ్ళడం అసాధ్యం.

భవనం మధ్యలో పెద్ద హాలు. హాలు మధ్యలో విజిటర్స్ కూర్చుండుటకు సోఫాలు. ఎదురుగా




చిన్న చిన్న సెంట్రల్ టేబుల్స్. వీటన్నిటికీ వెనుకగా మధ్యలో ఎత్తయిన ప్లాటినం బల్లపై ఒక క్రిస్టలిన్ గ్లాసు బీకరు. చాలా పెద్దది. మనిషెత్తున ఉన్నది. అందులో ఫార్మలిన్ వంటి ద్రవము. ఆ ద్రవంలో తేలుతూ ఒక కృశించిన శవము. ఆ శవం పూర్తిగా ద్రవంలో మునిగి లేదు. శవం తల మాత్రం ద్రవోపరితలంపై తేలుతున్నది. శవం తలకు అనేకమైన వైర్లు, గొట్టాలు అతికించి ఉన్నాయి. ఆ గొట్టాలలో తెల్లని పాలవంటి ద్రవం ప్రవహిస్తున్నది. నోరు ఉండవలసిన స్థానంలో చిన్న స్పీకరు ఉంది. కళ్ళ స్థానంలో చిన్న చిన్న టి.వి. లెన్సులు ఉన్నాయి.

అధ్యక్షునికి అభివందనం చెయ్యమని వెనుక నుంచి రాబ్‌సెక్ ఆజ్ఞాపించాడు.

అధ్యక్షుడెక్కడా అని హాలంతా కలియ జూస్తున్నాను.

వెంటనే పకపకమని నవ్వు. ఆ నవ్వు గ్లాసు బీకరులో నుంచి వస్తూంది. బీకరులోని శవంలో నుంచి వస్తూంది. శవం నోట్లోని స్పీకరులో నుంచి వస్తూంది.

"నేనే ప్రెసిడెంటు షిప్ మేకర్‌ని. నిన్ను కలుసుకోవడం చాలా ఆనందకరంగా ఉంది. నీలా నైట్రోజన్ బాత్‌లలో పడి ఉన్నవారినందరినీ తిరిగి బ్రతికించే ఏర్పాట్లు చేస్తాను. మీ అందరి సేవలూ దేశానికి కావాలి. మిమ్మల్నందరినీ ప్రత్యేక వర్గంగా గుర్తించి ప్రత్యేక అవకాశాలు కలిగేలా చేస్తాను. మీ వర్గానికి అన్ని కౌన్సిల్స్ లోనూ ప్రత్యేక ప్రాతినిధ్యం ఉంటుంది. మీ వర్గపు నాయకుడిగా నేటి నుంచి నీవు నాకు లాయర్‌గా ఉంటావని ఆశిస్తున్నాను" అంటూ ఒక రాజకీయోపన్యాసం స్పీకరులో నుంచి వెలువడింది.

అయితే ఈ బీకరులో శవమే ప్రెసిడెంటు అన్నమాట.

ప్రెసిడెంటును కలుసుకున్నందుకు నా ఆనందాన్ని వెలిబుచ్చి, అతని ఆశయాలకు అనుగుణంగా నడుచుకునేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చి బయటపడ్డాను.

ఆ శవమే ప్రెసిడెంటు అని తెలిసినప్పుడు శరీరానికి కలిగిన చలి, వణుకు, అతనితో మాట్లాడుతున్నప్పుడు కలిగిన బెదురు, అశాంతి బయటకు రాగానే కాస్త తగ్గుముఖం పట్టాయి. ఆ ప్రెసిడెంటు ఏదో ముఖ్యమైనది లోపించినట్లనిపించింది. అయినా ఎంతో ప్రేమగా మాట్లాడాడు. మేలే చేస్తున్నాడుగాని కీడు చేస్తాననలేదే. ప్రెసిడెంటంతటివాడు — మమ్మిఫైడ్ అయితే అగుగాక, తనంతట తాను నన్ను పిలిచి మాట్లాడటం గొప్ప కాదూ! అయినా ఏమిటో అశాంతి.

బయట హూవరు కారులో కరుణ నాకోసం వేచి ఉంది. ఆమెను కలుసుకుని జరిగినదంతా చెప్పాను.

"మీ ప్రెసిడెంట్‌లో ఏదో ముఖ్యమైనది లోపించినట్లు, మరేదో వికృతమైనది అతనిని పూర్తిగా ఆవరించినట్లు ఉన్నది. అయినా బీకరులోని మాట్లాడే శవం మీ ప్రెసిడెంటు కావడం ఎలా సంభవించింది?"

కరుణ మెచ్చుకోలుగా చూసింది.

"నీవు సరిగ్గా కనిపెట్టావు. ప్రొఫెసర్ హిరణ్య చెబుతూ ఉండేవాడు. ఒకప్పుడు మనుష్యులకు సిక్స్త్ సెన్సు, ఇంట్యూజన్ ఉండేవని. ఇప్పుడు క్లోనింగ్ వల్ల మనుష్యులు పుట్టడం వల్ల ఆశక్తులన్నీ నశించి పోయాయంటాడాయన. మనిషి చనిపోయాక ఆత్మ శరీరాన్ని విడుస్తుందని ఆయన నమ్మకం. ఆత్మరహిత శరీరాన్ని కృశించకుండ కాపాడి, కృత్రిమ పద్ధతుల ద్వారా పునరుద్ధరించినా అందులో పైశాచికత్వం ప్రవేశిస్తుందంటాడు ఆయన. ఇంతకీ మమ్మిఫైడ్ ప్రెసిడెంటులో లోపించినది ఆయన ఆత్మ మాత్రమే. నీకు ప్రెసిడెంటును చూడగానే అదోలా అనిపించడానికి కారణం నీ సిక్స్త్ సెన్సు ఆ విషయాన్ని గ్రహించటం. నీ వల్ల హిరణ్యకోరిక ఈడేరగలదని నాకు నమ్మకం కలుగుతూంది" అంటూ ఇంకా చెప్పసాగింది.

"మూడవ ప్రపంచ యుద్ధం జరిగే నాటికి ప్రపంచమంతా కమ్యూనిస్టులు గాను, కమ్యూనిస్టేతరులుగాను విడిపోయింది. ఆ యుద్ధంలో ఇరువర్గాల వారూ అణ్వస్త్రాలు ప్రయోగించడంతో ప్రపంచ మానవ జాతి సమూలంగా నాశనమైంది. భూగర్భంలో ప్రత్యేకమైన సీసపు గదులలో రక్షించబడిన ప్రపంచ మేధావులు మాత్రమే ప్రాణాలతో మిగిలారు. యుద్ధం ముగిసి రేడియేషను తగ్గాక వారు భూమి పైకి వచ్చి నవసమాజాన్ని నిర్మించారు. యుద్ధానికి కారణం మనిషిలోని అహం. అధికారదాహం అన్నది గుర్తించి అధికారదాహం లేని మనుష్యులను ఉత్పత్తి చేయడానికి ప్రయత్నించి కృతకృత్యులయ్యారు. అప్పుడు మొదలయినదే క్లోనింగ్ ప్రాసెస్. జెనెటిక్ మార్పులు వెర్రి తలలు వేయకుండా ఉండేందుకు సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ జెనెటిక్ మాడిఫికేషన్స్ ఏర్పడింది. ఏ మార్పులయినా వారి ఆదేశాలకు లోబడే జరుగుతాయి.

వీటన్నిటి వల్లా అధికార దాహం లేనివాళ్ళు ఉత్పత్తి అవ్వడం వల్ల ప్రజలను పాలించే నాథుడు లేకపోయాడు. అప్పుడు ప్రపంచ మేధావులంతా

కలిసి ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చి యుద్ధంలో మరణించిన ఒక రాజకీయ నాయకుని శవం పాడై పోకుండా ఉన్నది చూసి దానిని ప్రెసిడెంటుగా ఎన్నుకున్నారు. శవం పాడై పోకుండ ప్రొటెక్టివ్ లిక్విడ్‌లో ఉంచారు. మెదడు పని చేయటానికి ఆక్సిజను, న్యూట్రియంట్స్ కావాలి కాబట్టి గొట్టాలు ద్వారా న్యూట్రియంట్స్ జత చేసిన ఫ్లూరో కార్బన్ లిక్విడ్ అందే ఏర్పాటు చేశాడు. నువ్వు చూసిన పాలవంటి ద్రవం అదే. ఆ రాజకీయ నాయకుని మెదడు క్రమంగా పని చేయటానికి వీలుగా టి. వి, కెమెరాలు, స్పీకర్లు వైర్లద్వారా అమర్చాడు. ఇలా మమ్మి పై చేయబడిన ప్రెసిడెంటు తన పని నిర్వర్తించటానికి కావలసిన అన్ని ఏర్పాట్లూ చేసి సెంట్రల్ సిస్టం మీదా, రబాట్ సోల్జర్సు మీద అధికారం అతనికి కట్ట బెట్టారు. మేధావులు మెంబర్స్‌గా ఉన్న. అన్ని కౌన్సిల్స్ ఇలని ఆదేశాలు లోబడి పని చేస్తాయి'' అన్నది.

''రబాట్ సోల్జర్స్ ఎలా పని చేస్తాయి?''

''ఏముంది. అవన్నీ ప్రీ ప్రోగ్రామ్డ్ రబాట్స్. వాటికి కావలసిన శక్తి సోలార్ సెల్సు ద్వారా వాటికు అందుతుంది. ఏమైనా ప్రత్యేకమైన ఆదేశాలు కావాలంటే ప్రెసిడెంటు సెంట్రల్ సిస్టం ద్వారా ఇస్తాడు. ప్రతి రబాట్ సోల్జరు వద్దా లేజరు గన్ ఉంటుంది. వాటితో పోరాడటం అసంభవం'' అంది.''

''లేజరు గన్ ఇంకెవ్వరి దగ్గరయినా ఉంటుందా?'

''లేదు. ఒక్క రబాట్ సోల్జర్స్ వద్ద మాత్రమే ఉంటుంది. అవి అలా ప్రత్యేకంగా తయారు చేయబడ్డాయి'' అంటూ సడెన్ ఆగింది.

నేను చిరునవ్వు నవ్వాను. ఆమెకు అర్థమైనట్టు నా కర్థమయింది.

''నా కిప్పటి వరకు ఈ ఆలోచనే రాలేదు సుమా'' అన్నది.

అయితే ప్రొఫెసర్ హిరణ్యకు, ప్రెసిడెంటుకు మధ్య ఏ విషయం లోనైనా అభిప్రాయ బేధా లుండేవా?'' ప్రశ్నించాను.

''ఆ ఉండేవి. ముఖ్యంగా సబ్ ఓరినియన్ల విషయంలో''.

''సబ్ ఓరియన్లా? వాళ్ళెవరు?''

''ఇప్పుడున్న నాగరికత అంతా రబాట్స్ మీద ఆధారపడి ఉంది. కాని ఆ రబాట్స్ ఎల్లకాలం పనిచేయవు. మధ్య మధ్యలో పాడై పోతుం టాయి. వాటిని బాగుచేయటానికి, క్రొత్తవి నిర్మించటానికి మనుష్యులు కావాలి కాదా? అందుకని ప్రెసిడెంటు ఒక పద్ధతి కనిపెట్టాడు. కేవలం పనులు మాత్రం చేయటానికి పనికి వచ్చేల జెనెటిక్ మాడిఫికేషన్స్ చేయించి కొంతమంది మనుష్యులను సృష్టించాడు. వాళ్ళు భూమిలో నిర్మించబడిన కార్ఖానాల్లో ఉండి చీమల్లో శ్రామిక చీమల్లాగా పనిచేస్తూ ఉంటారు. మనుష్యుల్లో హెచ్చు తగ్గులు తప్పనిసరిగదా అని ప్రెసిడెంటు తవని తాను సమర్థించు కుంటూ ఉంటాడు.

అయితే ప్రొఫెసర్ హిరణ్య ఈ రకమైన మార్పులకు వ్యతిరేకి. మనుష్యు లందరికి సమా నావకాశాలు ఉండాలని వాదించే వాడాయన. అనూనా సహజమైన ప్రకృతి సిద్ధమైన పరిణామం లోంచి మ్యుటేషన్స్ ద్వారాను, వ్యక్తిగత శ్రమ ద్వారాను మాత్రమే రావాలి కాని క్లోనింగ్ ద్వారా జీన్స్‌లో మార్పులు చేసి వారి జీవితాలను ముందుగా నిర్దేశించ కూడ దంటాడు. ప్రకృతి సిద్ధమైన జననాలు మళ్ళీ ప్రవేశ పెట్టాలటాడ యన. ఈ విషయమై ప్రెసిడెంటుతో ఎన్నో సార్లు వాదించాడాయన.''

''ప్రెసిడెంటంగీకరించ లేదా?''

''లేదు. ప్రకృతి సిద్ధమైన జననాలు మొదలైతే అధికారదాహం గల వాళ్ళు జన్మించవచ్చు. అప్పుడు తన పదవికి ప్రమాదం. అందుకే ప్రెసిడెంటు అంగీకరించలేదు.''

''అయితే హిరణ్య వూరుకున్నాడా?''

''ప్రెసిడెంటును తొలగిస్తే కాని తన ఆశయం సిద్ధించదని తెలిసి అందుకు తగిన ప్రయత్నాలు చేస్తూండేవాడు. కానిపోతే ప్రెసిడెంటు తనకు గల సిక్స్త్ సెన్స్ ద్వారా ఆ విషయాలను ముందే పసి కట్టేవాడు. క్లోనింగ్ ద్వారా పుట్టడం వల్ల మా కెవ్వరికి ఆ శక్తి ఉండేది కాదు.''

''నా జన్మ రహస్యం తెలిసింది'' అన్నాను.

ఆశ్చర్యపోయింది కరుణ. ''అయితే చెప్పు.''

''మీ ప్రెసిడెంటు పరిపాలనలో ప్రకృతి సిద్ధమైన పరిణామం స్తంభించి పోయింది. మానవు లలో ఒక వర్గం సుఖపడుతుంటే మరొక వర్గం కేవలం పనిచేసే యంత్రాలుగా మార్చబడ్డారు. ఈ అసమానతను తొలగించాలంటే మీ ప్రెసి డెంటును తొలగించడమొక్కటే మార్గం. అందుకు నను ఉజ్జీ అతనితో సమమైన సిక్స్త్ సెన్స్, సైకిక్ పవరూ కలిగిన నేను. ప్రెసిడెంటును హత మార్చి హిరణ్య ఆశయం నెరవేరుస్తాను. నీవు ఈ విషయం లో నాకే విధంగా సహాయం చేయగలవు.''

''రబాట్స్ సోల్జర్సందరిని నిస్తేజితులుగా చేయ గలను'' అంది.

''రబాట్స్ సోల్జర్సొక్క ప్రెసిడెంటుకంట్రోల్‌లో మాత్రమే ఉంటాయన్నావు. నీ వెలా కంట్రోలు చేయగలవు?'' అనుమానంగా అడిగాను.

''నా గురించి తరవాత చెబుతాను. నువ్వు ముందు ప్రెసిడెంటు పని పట్టెళ్ళు'' అంది.

వెంటనే ప్రెసిడెంటు భవనం వేపుగా నడక సాగించాను. నా మనస్సులో అభిప్రాయం ప్రెసిడెంట్ కనిపెట్టగలడు. అందుకు ఒకటే మార్గం. డీప్ మెడిటేషన్. సమాధి స్థితిలో నా మనస్సును ఉంచినట్లయితే నా మనస్సులో ఏ భావమూ ఉండదు. నా మనస్సును చదవటానికి ప్రెసిడెంటు ప్రయత్నిస్తే అందులో అతనికి ఏమీ అందదు.

రబాట్స్ సోల్జర్సన్నీ నిస్తేజంగా ఉన్నాయి. సమాధి స్థితిలో ప్రెసిడెంటును సమీపించాను. మమ్మి ఫైడ్ ప్రెసిడెంటు ముఖం నా వేపు తిరిగింది. లెన్సులు నన్ను ఫోకస్ చేసక ంటున్నాయి. ముఖంలో ఏ భావమూ కనబడటం లేదు. అయిదు, నాలుగు, మూడు, రెండు....ఒక అడుగు దూరంలోకి వచ్చాను. ఫ్లూరో లిక్విడ్ ఉన్న ట్యూబువైపు చేయి సాచాను.

ప్రెసిడెంటులో కదలిక. ''ఆగు'' అని స్పీకరుతో శబ్దం. నా చేతిని ఎవ్వరో పట్టేసినట్టయింది. నా గొంతును ఎవరో గట్టిగా పిండుతున్నట్లు వెనుగు లాట. ప్రెసిడెంటు నాపై తన సైకిక్ పవరు ప్రయోగిస్తున్నాడు. నా శక్తి క్షీణిస్తూంది.

ఒక్కసారి గట్టిగా వూపిరి పీల్చుకుని ఆత్మ శక్తిని జోడించి చెతిని ముందుకు సాచాను. ఫ్లూరో కార్బన్ ఫ్లూయిడ్ ఉన్న ట్యూబును అందుకుని లాగి వేశాను. తెల్లటి పాలవంటి ద్రవం బీకరులోకి జారుతూంది. కళ్ళు బైర్లు కమ్ముతున్నాయి. శరీరం అలిసి అదుపు తప్పింది.

* * * *

''లే సాంబా!'' అదే కోకిల కంఠం.

కనులు విప్పి చూశాను. కరుణ పక్కనే నిలు చున్నది.

''మనమే గెలిచాం'' అన్నది.

బీకరు వంక చూశాను. మమ్మి ఫ్రైడ్ ప్రెసిడెంటు తల వాలి ఉంది. బీకరు పూర్తిగా తెల్లటి ద్రవంతో నిండి ఉంది.

కరుణ దూరంగా జరిగింది. ఆమె ఏమి చేస్తుందో గమనించే లోపల తన చేతి మణికట్టు వద్ద ఆర్టరీని కోసి వేసుకుంది.

తెల్లటి పాలవంటి ద్రవం.

''నీ రక్తం తెల్లగా ఉందేమిటి. అయినా నువు చేసిన పనేమిటి?''

''తప్పదు. ఇలా సగం మనిషిలా జీవించటం నా వల్ల కాదు'' అన్నది బాధగా.

''సగం మనిషి అంటే.''

''నేను మనిషిని కాను. ప్రొఫెసర్ హిరణ్యచే నిర్మింపబడ్డ బయోసిలికాన్ రబాట్‌ను. రబాట్లన్నీ ప్రోగ్రాం చేసిన ప్రకారం నడుస్తాయి. కాకుండా సొంతంగా ఆలోచించే రబాట్‌ను సృష్టించాలన్న ఉద్దేశంతో ప్రొఫెసర్ హిరణ్య తన మెదడులోని ఒక కణాన్ని క్లోనింగ్ పద్ధతి ద్వారా పెంచి సెమీ కండక్టర్ రబాట్ లో ప్రవేశ పెట్టి నన్ను తయారు చేశాడు. నా శరీరం సిలికాన్ జెల్‌తోనూ శరీరద్రవం ఫ్లూరో కార్బన్‌తోనూ నింపబడి ఉన్నది. నేను సోల్జర్ రబాట్స్‌ను నిస్తేజ పరచటానికి గల కారణం నేనే ఒక రబాట్ నవటం. నాకు డైరెక్ట్ సెంట్రల్ సిస్టంతో కనెక్షను ఉంది.

మనిషిలా ఆలోచించే మెదడు, మనిషి కుండే భావాలూ, అనుభూతులూ ఉన్నా మనిషి శరీరం లేక అపరిమితమైన బాధ కలుగుతూంది. అందుకే నన్ను నే నంతర చేసుకుంటున్నాను.

నీవు చేయవలసిన పని చాలా ఉంది. ఆగి పోయిన పరిణామ చక్రాన్ని పునరుద్ధరించాలి. సమానావ కాశాలు గల మానవ జాతిని సృష్టించాలి. సబ్ ఓరి యన్లకు ముక్తి కలిగించాలి.'' ఇంకా అస్పష్టంగా ఏవో మాటలు ఆమె నోట్లోంచి వస్తూ ఆగి పోయాయి.

నా కర్తవ్యం బోధ పడింది. ★